



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 29 జూన్ 2025 పేజీలు 8


# రైతులు హార్టికల్చర్ పంటలపై దృష్టి సారించాలి



- ఉమ్మడి రంగారెడ్డి రైతులకు అన్ని పంటలకు డ్రిప్ అందిస్తాం
- హార్టికల్చర్ పంటలతో అధిక దిగుబడి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు
- ఆయిల్ ఫాం పంటల వల్ల అధిక లాభాలు
- ఎమ్మెల్యే కాలె యాదయ్య ,
- మంత్రి సహకారంతో ఆయిల్ ఫాం సాగు –చింపుల సత్యానారాయణరెడ్డి




చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 28) ః భూములు ఉన్న రైతులు హార్టికల్చర్ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవునిఎర్రవల్లి వార్డులో మెగా ఆయిల్ ఫాం ప్లాంటేషన్‌ను ఎమ్మెల్యే కాలె యాదయ్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వర్‌రావు, హార్టికల్చర్ డైరెక్టర్(ఐఏఎస్) యాస్మిన్ భాషాతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.... రంగారెడ్డి జిల్లాలో 557ఎకరాల మెగా ఆయిల్ ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రంగారెడ్డి జిల్లాలో విలువైన భూముల్లో ఫాం ఆయిల్ తోట సాగు చేయడం సహసమేనని, భూములు ఎవరు అమ్ముకోవద్దని సూచించారు. మిగతా 2లో

## ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

### బీఆర్ఎస్ హయాంలో దేవుడికే శఠగోపం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 28): షాద్‌నగర్ నియోజ కవర్గ పరిధిలోని ప్రముఖ దేవాలయాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మిగతా 2లో

## మల్లన్న స్వామి ఆలయానికి దారి ఇవ్వండి

- హౌసింగ్ బోర్డ్ అధికారులకు ఎమ్మెల్యే సూచన
- మామిడిపల్లి మల్లన్న స్వామి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 28): మామిడిపల్లి దొంతరాల గుట్టపై నిర్మించిన మల్లన్న స్వామి ఆలయానికి భక్తులు వెళ్లేందుకు దారి ఇవ్వాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హౌసింగ్ బోర్డ్ అధికారులను కోరారు. మిగతా 2లో



## డ్రా పద్ధతిన బెస్ట్ అవైలబుల్ స్కూల్‌కు విద్యార్థుల ఎంపిక



### జిల్లా అధనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 28)ః షెడ్యూల్ కులాల, గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో బెస్ట్ అవై లేబుల్ స్కూల్ ఎంపిక నిర్వ హించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ తెలిపారు. శని వారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల, గిరిజన అభివృద్ధి శాఖలో 1వ, 5వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు డ్రా ద్వారా ఎంపిక చేయడం జరి గిందని అదేవిధంగా గిరిజన అభి వృద్ధి శాఖలో మిగతా 3లో

## జూలై నుండి తట్టపల్లి పిఏసిఎస్‌లో ఖరీఫ్ రుణాలు

- రూ.. రెండు కోట్లు టార్గెట్ .. మొండి బకాయిలు చెల్లించకపోతే నోటీసులు
- ట్రాక్టర్ - కోళ్ల ఫారాలకు కొత్త రుణాలు.. సంఘ సభ్యుల తీర్మానం
- తట్టపల్లి పిఏసిఎస్ సీఈవో రాజమౌళి



పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 28): 2023- 24 సంవత్సరానికి గాను రైతులకు ఖరీఫ్ రుణాలు జులై మొదటి వారం నుండి ఇచ్చేందుకు సంఘం సిద్దంగా ఉందని పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సీఈఓ రాజమౌళి శనివారం తెలియచేశారు. మెండి బకాయిలు ఉన్న రైతులు జూన్ వరకు కట్టకపోతే జులైలో వారికి నోటీసులు అందచేయడం జరుగుతుందన్నారు.తట్టెపల్లి పీఏసీఎస్‌లోని 18 గ్రామాలల్లో మొత్తం 2200 మంది సంఘ సభ్యులు ఉన్నారని , అందుల్లో ఇప్పటి వరకు సుమారు 920 మంది రైతులకు రూ.13కోట్ల రుణాలు అందచేయడం జరిగిందన్నారు.2022-23 సంవత్సరానికి 60శాతం రుణాలు రికవరి జరిగితేనే వారికి కొత్త రుణాలు ఇచ్చేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. మిగతా 3లో

# ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం



**మొదటిపేజీ తరువాయి...** శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంతో పాటు ఎలికట్ట లోని అంబా భవానిమాత దేవాలయం, నందిగామ మండల పరిధిలోగల మామిడిపల్లి గ్రామంలోని శ్రీరామచంద్ర దేవాలయాలకు గాను రు.50 లక్షల చొప్పున కోటి యాభై లక్షల రూపాయలను భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేసేందుకు సిజిఎఫ్ నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలను అసలు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గతంలో తాను ఇచ్చిన మాట ప్రకారం ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని అందులో భాగంగానే సౌకర్యాల కోసం ముందస్తుగా కోటి యాభై లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు. భక్తులు, దాతలు కూడా ఆలయాల అభివృద్ధికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని, భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక ఆవిష్యకత తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆలయాలకు కోట్ల రూపాయల నిధులను కేటాయించినట్లు గొప్పలు చెప్పుకున్నారే కాని నయాపైసా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. గత పాలకుల మాదిరిగా మాయమాటలు చెప్పమని చేసేదే చెపుతామన్నారు. బీఆర్ఎస్ హయాంలో దేవాలయాలకు నిధులు కేటాయించామని చెపుతూ రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూసి దేవుళ్ళకే శఠగోపం పెట్టాలని చూశారన్నారు. ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడంతో ఆలయ నిర్వాహకులు, అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, చౌడమ్మగుట్ట ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సోలీపూర్ శ్రీశైలంగౌడ్, భవాని మాత ఆలయ ఛైర్మెన్ ముత్యాలరాజు, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, యువనేత మామిడిపల్లి నవీన్‌గౌడ్, దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి శివకుమార్, ఏఈ తులసీరామ్, నాయకులు ఎలికట్ట నరసింహ, గడ్డమీది రమేశ్, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి ఆలయానికి దారి ఇవ్వండి





**మొదటిపేజీ తరువాయి...** ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, గ్రామస్తులతో కలిసి దొంతరాలగుట్టపై ఉన్న మల్లన్న స్వామి, ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి వెళ్లకుండా హౌసింగ్ బోర్డ్ అధికారులు నిర్మిస్తున్న ప్రీ కాస్ట్ గోడలను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. హౌసింగ్ బోర్డ్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఆలయానికి దారి ఇవ్వకుండా ప్రహరీ నిర్మిస్తున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్మడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సియు భూములు అమ్మే ప్రయత్నం చేసిందని, అది కుదరకపోవడంతో 10 వేల కోట్ల రూపాయలకు తాకట్టు పెట్టి రుణం తీసుకున్నారని అన్నారు. అలాగే రావిరాలలో కూడా భూములు అమ్మే ప్రయత్నం చేస్తే అడ్డుకున్నామని తెలిపారు. మామిడిపల్లి రైతులు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నిర్మాణానికి పెద్ద ఎత్తున భూములు సమర్పించారని, అందులో భాగంగానే హౌసింగ్ బోర్డ్ కు 50 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. కానీ రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని, హౌసింగ్ బోర్డ్ అధికారులు స్థలాన్ని ఆధీనంలోకి తీసుకునే సమయంలో రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని అప్పట్లోనే ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. మల్లన్న స్వామి ఆలయం ఎయిర్పోర్ట్ నిర్మాణానికి ముందే ఇక్కడ నిర్మించారని, ప్రస్తుతం ఆలయానికి కూడా వెళ్లకుండా అధికారులు ప్రీ కాస్ట్ గోడ నిర్మించడం సరైంది కాదని అన్నారు. ఇక్కడున్న రైతుల భూములు తీసుకొని వారి ఆలయాలకే రాకుండా అడ్డుకోవడం పద్ధతి కాదన్నారు. భక్తుల మనోభావాలను కూడా అధికారులు పరిగణలోకి తీసుకోకుండా మొండిగా ముందుకెళ్లడాన్ని మానుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములు, దేవుడి భూములు ఇలా అన్నింటిని వదలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకొని దేవాలయ భూముల జోలికి రాకుండా ఉండాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హౌసింగ్ బోర్డ్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి, ఆలయానికి వెళ్లే దారి వదిలి ప్రహరీ నిర్మించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు యాతం పవన్ కుమార్ యాదవ్, సుఖ శివకుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు పేరా మోని నరేష్ యాదవ్, బండారి గోపాల్ యాదవ్, యాతం బాలరాజు యాదవ్, గ్రామస్తులు నందీశ్వర్, గొంద్యాల దశరథ్, లిక్కి శ్రీనివాస్ రెడ్డి, కోట్ల రంగనాథ్, యాతం మహేందర్ యాదవ్, శంకర్ యాదవ్, చంద్రయ్య యాదవ్, ఎల్ శ్రీనివాస్, ఎన్ యాదగిరి, కే బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులు హార్టికల్చర్ పంటలపై దృష్టి సారించాలి

**మొదటిపేజీ తరువాయి...** ఆయిల్ ఫాం సాగు చేసిన రైతులకు మూడెళ్లలో పంట చేతికి వస్తుందని, మూడేళ్ల వరకు ఆయిల్ ఫాం తోటలో అంతర్ పంటలు, కోళ్లు, గొర్రెలు పెంచుకోవచ్చని సూచించారు. హార్టికల్చర్‌లో అనేక దిగుబడులు ఇచ్చే పంటలు ఉన్నాయని, ఆ పంటలపై రైతులు మొగ్గు చూపాలన్నారు. వాతావరణాన్ని నాశనం చేసేది మనమేనని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని సూచించారు. ఆయిల్ ఫాం సాగుతో అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు ఆరోగ్యంగా ఉండాలంటే హార్టికల్చర్ పంటలు సాగు చేయాలని సూచించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఆయిల్ ఫాం పంటతో పాటు అన్ని పంటలకు డ్రిప్ ఇరిగేషన్ ఇస్తామన్నారు. కూరగాయలు, పాలు బయట నుంచి కొనుగోలు చేయాల్సిన వస్తుందని, మనమే పాలు, కూరగాయలు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలన్నారు. వ్యవసాయంపై వచ్చిన ఆదాయం ఎంతో సంతోషం ఇస్తుందని, రైతు సంతృప్తిగా ఉంటేనే రాజ్యం బాగుంటుందన్నారు. రైతుల చేతుల్లో మృగశిర కార్తెలోపే డబ్బులు ఉండాలనే ఉద్దేశ్యంతో 9రోజుల్లోనే రూ.9వేల కోట్లు రైతు భరోసా కింద ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాలో ఆయిల్ ఫాం కొనుగోలు కంపెనీ ఉండాలన్నదే లక్ష్యమని, పొలూష్యన్ లేకుండానే కంపెనీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కల్తీ లేని ఆయిల్‌ను రాష్ట్రానికి ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. తెలంగాణలో 3లక్షల ఎకరాలు ఆయిల్ ఫాం సాగుచేస్తున్నారని, మరింత ఆయిల్ ఫాం సాగును పెంచాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల్లో 98శాతం ఆయిల్ ఫాం పంటలు సాగు చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ అన్నింట్లో నెంబర్ వన్‌గా ఉండాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఫాం ఆయిల్ పంట సాగు చేస్తే రైతులంతా ఆనందంగా బ్రతుకుతారని చెప్పారు. రైతాంగానికి ఉపయోగపడే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.

**ఆయిల్ ఫాం పంటల వల్ల అధిక లాభాలుఃఎమ్మెల్యే కాలె యాదయ్య**

అయిల్ ఫాం పంటలు సాగు చేయడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు.రైతులు వైవిధ్యామైనటువంటి ఆయిల్ ఫాం పంటలను అధిక మొత్తంలో సాగు చేయాలని సూచించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా కూరగాయల సాగు ఉంటుందని, గుడిమల్కాపూర్ మార్కెట్‌ను నియోజకవర్గంలోని అజీజ్‌నగర్‌కు తరలించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గుడిమల్కాపూర్‌లో దళారీ వ్యవస్థ పెరగడం వల్ల రైతులకు లాభాలు రావడం లేదన్నారు.

**మంత్రి సహకారంతో ఆయిల్ ఫాం సాగు ః చింపుల సత్యనారాయణరెడ్డి** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆదర్శంగా తీసుకుని తాను కూడా ఫాం ఆయిల్ పంటను సాగు చేయడం జరిగిందని రాష్ట్ర పొలూష్యన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు.ఆయిల్ ఫాం సాగు చేయడం వల్ల పంటకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, నేరుగా కంపెనీ వారే పంటను కొనుగోలు చేస్తారని చెప్పారు. రైతులందరు ఆయిల్ ఫాం పంటకు కృషి చేయాలన్నారు. 2006 దేవునిఎర్రవల్లి గ్రామంలో రైతు సంఘం ఏర్పాటు చేసుకున్నామని, సంఘంలో 50లక్షలు జామ అయ్యాయని, అవసరం ఉన్న రైతులకు అప్పుగా ఇస్తామని చెప్పారు. సంఘంలోని రైతులకు మందు పిచికారి చేసేందుకు డ్రోన్ సబ్సిడీపై వచ్చేలా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. చేవెళ్లలో అగ్రికల్చర్, హార్టికల్చర్ భవనాలు మంజూరు చేయాలని కోరారు. బోయిన్‌పల్లిలో రైతుల కోసం ధర్నా చేస్తే తమపై కేసులు పెట్టారని, కేసులను ఎత్తివేయించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం రైతులకు స్వంత డబ్బులతో యూరియా బస్తాలను అందించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, ఏడీఏ సురేష్‌బాబు, తహసీల్దార్ కృష్ణయ్య, వ్యవసాయ ఏవో శంకర్‌లాల్, చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ ఛైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం,కృష్ణారెడ్డి, సొసైటి డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మాజీ సర్పంచులు గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మధుసూదన్‌గుప్తా, మాజీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు, రైతులు ఉన్నారు.

## బీ. సి లకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించండి



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(జును:28): శనివారం నాడు హైదరాబాద్ లో నీ అశోక్ హోటల్ లో 90. బీ సి కుల సంఘాలు, 30. బీ సి సంఘాల కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జాతీయ అధ్యక్షులు అర్. కృష్ణయ్య, జాతీయ బి సి సేన అధ్యక్షుడు బర్కా కృష్ణ లు పాల్గొన్నారు. అర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ము బి సి లకు 42. శాతం రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత నే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చా లని ఆయన అన్నారు. బర్కా కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం లో కేవలం రెండు నెలల్లో నే బి సి సేన పార్టీ ప్రతి గ్రామములో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన అన్నారు. అతి తక్కువ సమయంలో నే పలు రాజకీయ పార్టీలకు దడ పుట్టిస్తోంది అని ఆయన అన్నారు. అనంతరం చౌదరి గూడెం మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకర్గంలో బి సి సేన ఒక ప్రభంజనం సృష్టిస్తోంది అని ఆమె తెలిపారు. మేము బి సి సేన కమిటీలు వేయడం జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు కమిటీలకు తండోపతండాలుగా వస్తున్నారని అమే తెలిపారు. ఈ కార్యక్రమంలో బి సి సేన జిల్లా ఉపాధ్యక్షుడు సదర్ శ్రీనివాస్ యాదవ్, ఆయా నియోజక వర్గ ల బి సి సేన మహిళా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

## మున్సిపాలిటీలో వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 28) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారస్తులంతా తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి అన్నారు.100 రోజుల ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ లో ఉన్న కిరాణా, వ్యాపార, హెూటల్ సముదాయాలలో కమీషనర్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మున్సిపాలిటీ నుండి వ్యాపార లైసెన్స్ లు తీసుకోని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు.వ్యాపార లైసెన్స్ తీసుకోని వారిపై జరిమానతో పాటు కఠిన చర్యలు విధించడం జరుగుతుందన్నారు.మున్సిపల్ సిబ్బంది క్షేత్రస్థాయిలో వ్యాపార సముదాయాలను పరిశీలించి ప్రతి ఒక్కరు వ్యాపారస్థులు ట్రేడ్ లైసెన్స్ లు తీసుకునేలా చూడాలని, ట్రేడ్ లైసెన్స్ లేని సముదాయాలకు నోటీస్ లు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరికీ రిమాండ్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 28): గంజాయి తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు... తాండూర్‌కు చెందిన శ్రీనివాస్‌రెడ్డి, నిఖిల్ బీదర్‌లోని ఇరానీ గల్లీలో గంజాయిని కొనుగోలు చేసి శుక్రవారం బైక్‌పై కొడంగల్‌లో విక్రయించేందుకు వస్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై జీవీ.సత్యనారాయణ పోలీసు సిబ్బందితో పట్టణ శివారులోని శివశక్తి ధర్మకాంట దగ్గర వాహనాలు తనిఖీ చేపట్టగా వారి వద్ద 500 గ్రాముల గంజాయి పట్టుబడటంతో స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# జూలై నుండి తట్టపల్లి పిఎసిఎస్‌లో ఖరీఫ్ రుణాలు

మొదటిపేజీ తరువాయి...

60 మంది మొండి బకాయి ఉన్న రైతుల నుండి రూ.కోటి 20లక్షల డబ్బులు రావలసి ఉందన్నారు. జూన్ 30 తేది వరకు మొండి బకాయి ఉన్న రైతులు సకాలంలో చెల్లించకపోతే వారికి జులైలో నోటీసులు అందచేయడంతో పాటు ప్రణాళిక ప్రకారం గ్రామ పంచాయతీలు, పీఏసీఎస్‌లో నోటీసులు పెట్టి అట్టి భూములను వేళం వేసేందుకు సంఘం సిద్ధం అవుతుందని గుర్తు చేశారు.అర్హత గల రైతులకు సంఘం ట్రాక్టర్లు, కోళ్ల ఫారాలకు రుణాలు ఇచ్చేందుకు సంఘం సిద్ధంగా ఉందని తెలియచేశారు.ఇప్పటి వరకు రైతులకు 300టన్నుల యూరియ, 50 టన్నుల డీఏపీని అందచేయడం జరిగిందని అవసరం ఉన్న రైతులకు మళ్లీ ఇచ్చేందుకు సంఘం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం సంఘం రూ.30లక్షల లాభాల బాటల్లో కోన సాగుతుందని సీఈఓ తెలియచేశారు.

**అందుబాటుల్లో బంగారు రుణాలు...**

గతంలో పంట రుణాలకు పరిమిత మైన బ్యాంకు ప్రస్తుతం రైతులకు బంగారు రుణాలు కూడ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు బంగారంపై సుమారు రూ.కోటి 30లక్షల వరకు బంగారు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు.బ్యాంకు రూల్స్ ప్రకారం బంగారంపై రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు.

**లాబాల్లో సోసైటి...**

గతంలో అప్పుల్లో ఉన్న ప్రాథమిక సహకార సంఘం నేడు లాబాల బాటల్లో కొనసాగుతుందని సీఈఓ రాజమౌళి తెలియచేశారు.2000 నుండి 2005 సంవత్సరం వరకు రూ. రెండు కోట్ల నష్టంలో ఉన్న బ్యాంకు 2021 నుండి 2024 వరకు రూ.కోటి 30లక్షల లాబాల్లో బ్యాంకు కొనసాగుతుందన్నారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించడం... సంఘ చైర్మన్, సంఘ సభ్యులు సహకారంతో ముందుకు కొనసాగటం జరుగుతుందన్నారు. అంతేగాకుండా మొండి బకాయిలు ఉన్న రైతులు సకాలంలో చెల్లిస్తే బ్యాంకు ఇంక అభివృద్ధి బాటల్లో కొనసాగుతుందన్నారు. అంతేగాకుండా స్వయం ఉపాధి కింద చిన్న చిన్న రైతులకు రూ.50 లక్షల వరకు రుణాలు పెంచడం జరిగిందన్నారు.

## డ్రా... పద్ధతిన బెస్ట్ అవైలబుల్
# స్కూల్‌కు విద్యార్థుల ఎంపిక

మొదటిపేజీ తరువాయి...

3,5,8వ తరగతులకు 22 సీట్ల గాను దరఖాస్తు చేసుకున్న 22 మందిని తల్లిదండ్రుల సమక్షంలో ఎంపిక చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఒకటవ తరగతిలో 88 ఖాళీలకు గాను 139 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.షెడ్యూల్ కులాలకు సంబంధించి గ్రూప్ ల వారిగా సీట్ల కేటాయింపు జరిగిందని ఆయన తెలిపారు. గ్రూప్-1లో 6 సీట్ల గాను 2, గ్రూప్-2 కు 53 సీట్లకు గాను 87 మంది దరఖాస్తు చేశారని, గ్రూప్-3 కి 29 సెట్ల గాను 50 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. 1వ తరగతిలో 88 సీట్లకు గాను 84 మంది విద్యార్థులు ఎంపిక చేయడం జరిగిందని అదేవిధంగా 5వ తరగతిలో 91 సీట్లకు గాను 17 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా వీరిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. డ్రాలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు జూలై 3వ తేదీన ఎంపిక పత్రాలను అందజేయడం జరుగుతుందని అని తెలిపారు.ఈ ఎంపిక కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి, సహాయ సంక్షేమాధికారులు శుక్ర వర్ధన్ రెడ్డి, వీరానందము, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పోందిన లబ్ధిదారులు

## సకాలంలో ఇండ్లు పూర్తి చేయాలి

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 28):

ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పోందిన లబ్ధిదారులు ఇండ్లను సకాలంలో పూర్తి చేయాలని మండల అధికారులు సూచిస్తున్నారు. శనివారం పెద్దేముల్ మండల ఇందూరు, రుద్రారంతో పాటు పలు గ్రామాలల్లో అధికారులు, నాయకులు లబ్దిదారుల ఇండ్ల పట్టాలను పంపిణి చేయడంతో పాటు నిర్మాణం పనులకు ముగ్గులు వేశారు. ప్రతి గ్రామంలో నిర్మాణం పనులు జరుగుతున్నాయని పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్ తెలియచేశారు. గ్రామాలు, పల్లెలు సంపూర్ణంగా అభివృద్ది చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని కాంగ్రెస్‌పార్టీ నాయకులు తెలియచేస్తున్నారు.గత బీఆర్ఎస్ హయంలో పేదలకు పక్కా ఇండ్లు మంజురు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు పక్క ఇండ్లతో పాటు పథకాలు కూడ అందచేయడం జరుగుతుందని పలు గ్రామాల నాయకులు తెలియచేశారు.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో ప్రతి లబ్దిదారుడికి ఇందిరమ్మ ఇండ్లు మంజురు అవుతాయన్నారు. కాగ లబ్దిదారులు సకాలంలో ఇండ్లు పూర్తి చేస్తే ప్రభుత్వం బిల్లులు కూడ సకాలంలో అందచేయడం జరుగుతుందన్నారు.



పెద్దేముల్ మండల రుద్రారంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిని చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి



పెద్దేముల్ మండల ఇందూరుల్లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణి చేస్తున్న నాయకులు

## బహదూర్‌పూర ఎమ్మెల్యేను కలిసిన ఎస్.బీ.గుల్షన్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 28): ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్ బహదూర్ పూర ఎమ్మెల్యే మొహ్మద్ ముబీన్‌ను కలిశారు. ఈ సందర్భంగా కొడంగల్‌లో శిథిలావస్థలో ఉన్న షాదీఖానా (ఉర్ధూఘర్) నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవలే రూ.2 కోట్ల 50 లక్షలు మంజూర్ చేస్తూ ప్రొసిడింగ్‌ను జారీ చేయడం జరిగిందని ఎమ్మెల్యేతో తెలిపారు. నిధులు మంజూరైనా నేటీ వరకు పనులు చేపట్టడం లేదన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే అక్బరుద్దీన్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లి సీఎం రేవంత్‌రెడ్డికి వివరిస్తామని ఎమ్మెల్యే మొహ్మద్ ముబీన్ తెలిపినట్లు ఎస్.బీ.గుల్షన్ పేర్కొన్నారు.

# యాదవులను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి...

**● యాదవ ఆత్మగౌరవర్యాలీ ● జాతీయ బీసీ సంఘం కార్యదర్శి నేటివ్ ఇండియన్ ఫోరం జాతీయ అధ్యక్షులు జి బీరయ్య యాదవ్ డిమాండ్**



మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (జూన్ 28):యాదవ కులస్తులైన ముకుట్ మ ని యాదవ్, సంత్ సింగ్ యాదవ్ అనే ఇద్దరిని ఉత్తరప్రదేశ్ ఇటావా జిల్లాలో ని దాదాపూర్ గ్రామ బ్రాహ్మణులు తీవ్రంగా హింసించిన వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, నేటివ్ ఇండియన్ ఫోరం జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం మోమినిపేట మండలంలోని యాదవులతో మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య, మాజీ సర్పంచ్ మానేయ యాదవుల ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారుల చేత డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీతో పాత బస్టాండ్ వరకు యాదవులను అవమాన పరిచిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీరయ్య యాదవ్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లో యాదవులు అధిక సంఖ్యలో ఉన్నా కూడా బ్రాహ్మణ వర్గాలు యాదవుల మీద దాడులకు పాల్పడడం ధర్మం మీద దాడి చేయడం అన్నారు. బ్రాహ్మణులారా యాదవులను జాగ్రత్తగా అర్థం చేసుకొని గమనించండి యాదవులు చరిత్రహీనులు కారు చరిత్ర సృష్టిస్తారు. సనాతన హిందూ ధర్మం భ్రష్టు పట్టేందుకు బ్రాహ్మణులే కారణ మన్నారు.యాదవులు, భాగవత పురాణం ఆలపిస్తూ ప్రజలకు వివరించడం నేరమా అని ఆయన బ్రాహ్మణ కులాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా హిందూ సమాజం మేల్కొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి హిందూపైన ఉందన్నారు. ఇప్పటికైనా హిందూ సమాజం మేల్కొని అగ్రవర్ణా బ్రాహ్మణుల దుర్మార్గపు పనిని సామాజిక వర్గంతో పాటు ,హిందూ సమాజం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు బ్రాహ్మణుల కంటే మొదటి పూజారు లు యాదవులే అన్నారు అనంతరం ఆయన యాదవుల చేత కానుంచి మేము మా కులదేవతలైన, మల్లన్న స్వామి, బీరప్ప స్వామి ఎల్లమ్మ తల్లి, మైసమ్మ తల్లి వంటి దేవతలను పూజిస్తూ, ఇకనుంచి మేము ఎలాంటి శుభకార్యాలైన తప్ప బ్రాహ్మణులను పిలవమని ప్రతిజ్ఞ చేయించారు.మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య, మానయ్య యాదవులు మాట్లాడుతూ ఇప్పటికైనా యాదవులు చైతన్యవంతులై ఇలాంటి అనాగరిక చర్యలు ఎవరు చేసిన సహించే ప్రసక్తి లేదన్నారు. ఇలాంటి సంఘటనకు బాధ్యులైన వారిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్, కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు యాదగిరి యాదవ్, బీసీ నాయకులు సాయిలు యాదవ్, మాజీ సర్పంచులు రాజశేఖర్ మాజీ ఎంపిటిసి చంద్రయ్య పెద్ద గొల్ల మల్లయ్య,అంజయ్య, ఆంజనేయులు, కంది శీను, మల్లయ్య ఎంకేపల్లి, రాజయ్య,మానయ్య సెంట్రింగ్, అంజయ్య, బిచ్చయ్య, శ్రీనివాస్, ప్రదీప్ యాదవ్,నాగన్న మల్లేష్ యాదవ్, అంజి, పాపయ్య,ఆయా గ్రామాల యాదవ సంఘం అధ్యక్షులు, యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు
## చేయిస్తున్న శ్రీ అరుణా ఆప్టికల్స్




శ్రీ అరుణా ఆప్టికల్స్

**వికారాబాద్, మేజర్‌న్యూస్(జూన్ 28)**:

ప్రతి శని, ఆదివారాలలో ఐదవ తరగతి నుండి మొదలుకొని ఇంటర్ చదివే విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని శ్రీ అరుణా ఆప్టికల్స్ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వికారాబాద్ పట్టణంలోని బి.జె.ఆర్ సర్కిల్ సమీపంలోనీ పాత పోలీస్ స్టేషన్ రోడ్డులో గల శ్రీ అరుణా ఆప్టికల్స్ నందు జూన్28 తేదీ నుండి సెప్టెంబర్ 28వ తేదీ వరకు నిష్ణాతులైన వైద్య నిపుణులచే కంప్యూటరైజ్డ్ టెక్నాలజీతో ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తలనొప్పి, మెడ నొప్పి, కంటిచూపు సమస్య ఉన్న విద్యార్థులకు రోజుకు 15 మంది చొప్పున ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందనీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు 9849222943, 8121464567 నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

▶▶ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ▶▶ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 28) : గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండలంలోని నోముల, మంచాల, ఎల్లమ్మతండా, సత్తితండా, ఆంబోత్ తండా , లోయపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన రూ. 171.50 కోట్ల అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తుండడంతో గ్రామాలు అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్, నాయకులు ఎద్మ నరేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, జంగయ్య యాదవ్, జయానందం, జెనిగె వెంకటేష్, కావలి శ్రీనివాస్, పల్లాటి రవీందర్, గుడిమల్ల చంద్రయ్య, పెర్క మూర్తి, ఐలేష్ యాదవ్, పాశం వెంకటేష్ గౌడ్, పల్లాటి జంగయ్య, పి. బాల్‌రాజ్, తిరుమల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పల్లాటి భాస్కర్, గంట కృష్ణ, ఎండీ రియాజ్, దూసరి శ్రీనివాస్ గౌడ్, మంగళారం మహేష్, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నివీర్ ట్రైనింగ్ నుండి మిస్సైన యువకుడు సతీష్

## కుటుంబాన్ని ఓదార్చిన జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి



అగ్రివీర్‌కు ఎంపికయిన సతీష్ (ఫైల్)

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 28): అగ్నివీర్‌లో ఎంపికైన యువకుని కుటుంబంలో తీరని ఆవేదన అమలు కు రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, బేగంపేట్ గ్రామానికి చెందిన దయ్యాల సతీష్ అనే యువకుడు ( 20) 2024 మార్చిలో అగ్నివీర్‌కు ఎంపికయ్యాడు, ఎప్రిల్ మాసంలో శిక్షణ నిమిత్తం కర్నాటక రాష్ట్రంలోని బెంగళూరులోని ది మద్రాస్ సాపర్స్ హెక్యూ మెగ్ అండ్ సెంటర్‌కు వెళ్లాడు. రెండు నెలలుగా అక్కడ శిక్షణ పొందుతున్నాడు. సతీష్‌ను శిక్షణ కేంద్రంలో ఓ సార్ శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఈ నెల 25 వ తేదిన ట్రైనింగ్ సెంటర్ నుండి తప్పిపోయాడు.దీంతో కర్నాటక పోలీసులు మిస్సింగ్ కేసు కింద కేసు నమోదు చేశారు. కుమారుడు తప్పిపోయాడన్న విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కొమురయ్య, సంతోష కన్నీటి పర్యంతమవుతున్నారు.

★యువకుడు మిస్సైన విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి శనివారం బేగంపేట్ గ్రామానికి చేరుకుని సతీష్ తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం నింపారు. ఇట్టి విషయం కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని, కర్నాటక స్థానిక ఎమ్మేల్యే, పోలీసుల అధికారులతో మాట్లాడతున్నామని తెలిపారు. సతీష్ ఆచూకి తెలిసే వరకు ప్రయత్నం చేస్తామని వారికి భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ వరికుప్పల బాల్‌రాజ్, గౌర పర్వతాలు, మల్లేష్, రఘునందన్, అనిల్ తదితరులు ఉన్నారు.



సతీష్ కుటుంబాన్ని ఓదార్చుతున్న నర్సింహరెడ్డి

# మీడియాపై దాడి హేయమైన చర్య

▶▶ నిందితులను కఠినంగా శిక్షించాలి

▶▶ టీడబ్ల్యూజెఎఫ్ షాద్‌నగర్ డివిజన్ కమిటీ





ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 28) : రాష్ట్రంలో సంచలనం రేపు తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై గత కొన్ని రోజులుగా ఓ మీడియా చానల్‌లో ప్రసారమవుతున్న కథనాలను జీర్ణించుకోలేక ఆ మీడియా సంస్థపై బీఆర్ఎస్ శ్రేణులు దాడికి దిగడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్‌నగర్ డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండించింది. శనివారం టిడబ్లూజెఎఫ్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు రాఘేందర్ గౌడ్, కార్యదర్శి నరేశ్‌లు ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. మీడియాలో ప్రసారమైన కథనాలపై అభ్యంతరాలుంటే దానిని ఖండిచాలే కాని ఇలా అర్ధరహితంగా దాడి చేసి గుండాయిజం చూపించడం బీఆర్ఎస్ నాయకులకు తగదన్నారు. వార్తా కథనాలు ప్రసారమైన వెంటనే వీది రౌడీల్లా మీడియా కార్యాలయంలోనికి చొర బడి ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నిజంగానే తప్పు చేయని పక్షంలో తమకు అన్యాయం జరిగింది అనుకుంటే న్యాయస్థానాలను ఆశ్రయించి ఉండవచ్చని అన్నారు. మీడియా కార్యాలయంలో మందబలంతో దాడి చేసి ధ్వంసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత అవసరం..



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 28)ః అభివృద్ధి పనుల్లో నాణ్యత అవసరం అని సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని ఫ్రెండ్స్ కాలనీలోని 13 డిసెంబర్ 2024 రోడ్డు వేయగా ఆరు నెలలు గడవక ముందే పాడవడం వలన అట్టి రోడ్డును మళ్లి తొవ్వి కొత్తవి వేయడంతో ప్రజా ధనం వృదా అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని లేక పోతే ప్రజలపై భారం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, బుద్దొలు బాబు, మహేశ్వరం బాబురావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలల, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈర నాగమ్మ గుడి నిర్మాణానికి ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి విరాళం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 28): కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఈర నాగమ్మ గుడి నిర్మాణానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి శనివారం లక్ష రూపాయలు విరాళం అందజేశారు. గుడి నిర్మాణానికి ఎమ్మెల్సీని సహాయం కోరిన వెంటనే లక్ష రూపాయలు విరాళం అందజేయడం పట్ల గ్రామస్తులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శేఖర్ పంతులు, బీఆర్ఎస్ నాయకులు యారం శేఖర్‌రెడ్డి, దినేష్‌సాగర్, మధు, కర్ణకోట నరేందర్, అమేరేందర్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, అంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదవాలి

–రాచకొండ ఎస్‌వోటి ఏసీపీ, దాత అంజయ్య



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 28) ఃవిద్యార్థులు కష్టపడి చదవాలని రాచకొండ ఎస్‌వోటి ఏసీపీ, దాత అంజయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు చెడు వ్యాసనాలకు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఫోన్ ద్వారానే అనేక నేరాలు జరగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యాన్ని ఏర్పర్చుకుని వాటిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. పేద విద్యార్థుల చదువులకు సహకరం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, మధుసూదన్, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మెన్ సారా శివకుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నారేగూడెం మొగులయ్య, కార్యదర్శి కృష్ణ, సభ్యులు మహేష్, రమేష్, ప్రశాంత్, కరుణ్, శ్రీకాంత్, కరుణకర్, రవి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు .

# నిర్దవెల్లికి బస్సు సౌకర్యం కల్పించండి



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 28): కేశంపేట మండలం నిర్దవెల్లికి ఉదయం, సాయంత్రం పాఠశాలల వేళల్లో బస్సులు నడపాలని ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్ నేతృత్వంలో శనివారం గ్రామస్తులు షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషకు వినతిపత్రం అందజేశారు. ఉదయం, సాయంత్రం నిర్దవెల్లి, శ్యాంరావుతండా నుంచి వద్యార్థులు కేశంపేట, షాద్‌నగర్ స్కూళ్లు, కళాశాలలకు కాలినడకన వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నిర్దవెల్లి నుంచి షాద్‌నగర్‌కు బస్సును నడపాలని గ్రామస్తులు డిపో మేనేజర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామస్తులు ఉమాపతి, నాగరాజు, ఆమేర్, శ్రీశైలం, ఖాజాపాష, ముత్యాలు తదితరులు ఉన్నారు.

# భూ దార్ కార్డు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా వ్యవసాధికారి నర్సింహ్మారావు**

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూన్ 28)**

భూ దార్ కార్డు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాధికారి నర్సింహ్మారావు పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు ఆధార్ కార్డులాగే భూమి ఉన్న ప్రతి రైతుకు భూదార్ కార్డు ఇచ్చే ప్రక్రియ ప్రారంభించిందని, ఈప్రక్రియ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. రైతులు తమ ఆధార్ కార్డుతోపాటు ఆదార్ కార్డు లింక్ ఉన్న మొబైల్ నెంబర్‌తో భూదార్ కార్డుకోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. ఈ రిజిస్ట్రేషన్ తో రైతుకు భూదార్ కార్డు యూనిక్ నెంబర్ వస్తుందన్నారు. ఈ నెంబర్‌తోనే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే సంబందించి అన్ని పథకాలు ఇక భూదార్ కార్డు ఆధారంగానే కొనసాగుతాయని చెప్పారు. జిల్లాలో 4లక్షల 23వేల మంది రైతులు ఉన్నారని ఇందులో ఇప్పటి వరకు 38 వేల మందికిపై పైగా రైతుల భూ దార్ కార్డులకు రిజిస్టేషన్లు జరిగాయని చెప్పారు. జిల్లాలో అన్ని మండలాలల వారీగా వ్యవసాధికారులు ఆయా


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి

గ్రామాలకు షెడ్యూల్ ప్రకటించి గ్రామాలకు వస్తారని వారికి సహకరించి భూదార్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చేవెళ్ల డివిజన్‌లోని వ్యవసాధికారులు అన్ని మండలాల్లో గ్రామాల వారీగా కూడా ఈ భూ దార్ కార్డు రిజిస్ట్రేషన్ ప్రిక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామాలకు ఏఈఓలను కేటాయించి గ్రామాలకు వెళ్లే ముందు రోజునే డప్పు చాటింపు వేయించి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఈ సమావేశంలో ఆయన ఏడీఏ సురేశ్ బాబు, ఏఓ శంకర్ లాల్ ఉన్నారు.

# ఎస్ఐ మైపాల్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు


వీడ్కోలు సమావేశంలో మైపాల్ రెడ్డిని సన్మానిస్తున్న ఎస్పి నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 28)ః వికారాబాద్ జిల్లా తాండూర్ పోలీస్ స్టేషన్ నందు సుదీర్ఘకాలం పాటు ఎస్ఐగా విశేష సేవలందించి, పదవీ విరమణ పొందుతున్న మైపాల్ రెడ్డికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి హాజరై మైపాల్ రెడ్డిని సన్మానించారు. మైపాల్ రెడ్డి పోలీస్ శాఖలో తన ప్రస్థానాన్ని ఒక కానిస్టేబుల్‌గా ప్రారంభించారు. అంచెలంచెలుగా హెడ్ కానిస్టేబుల్‌గా, ఏ.ఎస్.ఐ.గా, ఆపై ఎస్ఐగా పదోన్నతులు పొంది, మొత్తం 41 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు అంకితభావంతో సేవలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ... మైపాల్ రెడ్డి సుదీర్ఘ సేవలను, అంకితభావాన్ని, మరియు క్రమశిక్షణను ఎంతగానో కొనియాడారు. 41 ఏళ్లకు పైగా ఎలాంటి రిమార్క్ లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించడం నిజంగా ప్రశంసనీయం. ఆయన సేవలు యువ సిబ్బందికి ఎంతగానో స్ఫూర్తిదాయకం అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ ఒక ముఖ్యమైన ఘట్టమని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, ఎలాంటి మచ్చ లేకుండా పదవీ విరమణ చేస్తున్న మైపాల్ రెడ్డికి ఎస్పీ అభినందనలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత ఆయన తన కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. డి.ఎస్.పి. వీరేష్, ఏ సెక్షన్ సూపరింటెండెంట్, ఆర్.ఐ.లు, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్, ఇతర పోలీస్ అధికారులు, డి.పి.ఓ. సిబ్బంది, మైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన ఒక్కరికి సముచిత స్థానం

- స్థానిక సంస్థలలో గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- కుల్కచర్లలో పార్టీ కార్యకర్తల సన్నహక సమావేశంలో వెల్లడి


సమాజంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 28):**

పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాలలో సైనికుల పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోసం అభివృద్ధి కోసం సాహసోపేతమైన నిర్ణయాలతో అభివృద్ధి కార్యక్రమాలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం దూసుకుపోతుందని అన్నారు. చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాలలో ప్రతి ఒక్క సర్పంచ్ ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకుని అధిష్టానంతో మంచి పేరు తెచ్చుకోవాలని రామ్మోహన్ రెడ్డి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య, మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆనందం ముదిరాజ్, జిల్లా నాయకులు కుమ్మరి స్వామి, కృష్ణారెడ్డి, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, పార్టీ కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన పార్టీ కార్యకర్తలు

# ఒలంపియాడ్ పరీక్షలో నవీన ఆదర్శ విద్యార్థిని ప్రతిభ


ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థిని హారికతో ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్

కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్ 28): జాతీయ సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షలో స్థానిక నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థిని హారిక రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించిందని ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ తెలిపారు. మార్చి నెలలో జాతీయ సెమ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు జాతీయ స్థాయి ఒలంపియాడ్ పోటీ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెమ్స్ ఫౌండేషన్ డైరెక్టర్ రామ్‌చందర్‌రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఎన్.రెడ్డి విద్యార్థిని హారికకు ప్రావీణ్య పురస్కార్ అవార్డుతో పాటు మెమోంటో, మెడల్, శాలువాతో సన్మానించి అభినందించారు. అదే విధంగా ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్‌ను విశేష పురస్కార్ అవార్డుతో సన్మానించారు. విద్యార్థిని హారికను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానం

**ప్రిన్సిపల్ రాములు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 28)**ః అంధుల ఆశ్రమ పాఠశాలలో అర్హులైన విద్యార్థులు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ అందుల ఆశ్రమ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ రాములు ఒక ప్రకనలో తెలిపారు. మహబూబ్ నగర్ లోని రాష్ట్రస్థాయి అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశా లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశాలు జరుగు తున్నాయన్నాయన్నారు. 6 నుంచి 14 ఏళ్ల వయసుఉండి 40 శాతం అంధత్వం కలిగిన విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, దుస్తులు అందిస్తామని పేర్కొన్నారు. ప్రవేశాలకు సంబంధించి మహబూబ్ నగర్ పిల్లలమర్రి రోడ్డులోని పాఠశాలను సంప్రదించాలన్నారు. మిగతా వివరాలకు చరవాణి నంబరు 96182 43794కు సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# కొడంగల్‌లో భద్రతా బలగాల ఫ్లాగ్ మార్చ్


ఫ్లాగ్ మార్చ్‌లో సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై జీవీ.సత్యనారాయణ, భద్రతా బలగాలు

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 28) :** కొడంగల్ మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కొడంగల్ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కవాతు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బలగాలతో కవాతు నిర్వహించినట్లు కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు మేము ఉన్నామనే భరోసా కల్పించేందుకు, వారి మధ్య శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు ఫ్లాగ్ మార్చ్ చేపట్టామన్నారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్‌స్టేషన్‌కు రావాలని, న్యాయం కోసం నిర్భయంగా ముందుకు రావాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జీవీ.సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబీకులకు ఏఎంసి మాజీ చైర్మన్ పరామర్శ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 28): మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన కడారి అంజన్‌కుమార్ ఈనెల 27న కొల్కులపల్లి సమీపంలోని గుట్టపై ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా ఆయన మృతదేహం పోస్టుమార్టం అనంతరం శనివారం స్వగ్రామం నర్సాయపల్లికి చేరుకుంది. ఈ మేరకు విసయం



తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి నర్సాయపల్లికి చేరుకొని బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు ముక్కెరి రాములుయాదవ్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అంజన్‌కుమార్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి భార్య అలివేలు, కుటుంబీకులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బికెఆర్ వెంట మాజీ వార్డుసభ్యులు నర్సింగ్ గోవిందుగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌గౌడ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

▶▶ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ ▶▶ కందుకూరు మండలం సరస్వతిగూడలో నాటిన మొక్కలు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 28): ఆయిల్ పామ్‌తో రైతులు అధిక లాభాలు వస్తాయని మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని సర్వసతిగూడలో ఉద్యావనశాఖ అధికారి సౌమ్య ఆధ్వర్యంలో జి.పాండురంగారెడ్డి రైతు పొలంలో ఎంపీడీవో సరిత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు వరి,పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి ప్రోత్సహించేందుకు పలు చర్యలు తీసుకుంటుందని అన్నారు. వాణిజ్య పంటగా రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. రంగారెడ్డి జిల్లా 2025-26 సంవతసరానికి గాను జిల్లా 5 వేల ఎకరాల ఆయిల్ పామ్ సాగుకు లక్ష్యంగా నిర్ణయంచడం జరగిందన్నారు.కందుకూరు,మహేశ్వరం మండలాలలో 4 వందల ఎకరాలలో సాగు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. పామాయిల్ సాగుకు




తక్కువ పెట్టుబడి అవసరమవుతుందని, ఇతర పంటలతో పోల్చితే నికర లాభాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యుగేందర్ గౌడ్, సురేందర్, మాజీ ఎంపీటీసీ మూల హన్మంత్‌రెడ్డి, అందుగుల సత్యనారాయణ, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, ఏఈవో, పంచాయతీ కార్యదర్శి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య – కేసు నమోదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 28): మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన 36యేండ్ల వ్యక్తి కొల్కులపల్లి సమీపంలోని ఓ గుట్టపై చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు మాడ్గుల సి.ఐ వేణుగోపాల్ తెలిపారు. ఘటనకు సంబంధించి మృతుడి తల్లి శనివారం పోలీసులకిచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి నర్సాయపల్లి గ్రామానికి చెందిన కడారి సత్తయ్య, అంజమ్మ దంపతుల కుమారుడు కడారి అంజన్‌కుమార్ (36) ఈనెల 27న కొల్కులపల్లికి వెళ్ళివస్తానని ఇంట్లో చెప్పివెళ్ళి రాత్రి వరకు తిరిగి రాలేదని, శనివారం తమ బంధువు ఫోన్‌చేసి కొల్కులపల్లి సమీపంలోని గుట్టపై రేలచెట్టుకు పంచతో ఉరివేసుకొని తన కుమారుడు మృతిచెంది ఉన్నట్లు సమాచారం ఇచ్చినట్లు మృతుడి తల్లి అంజమ్మ పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సి.ఐ తెలిపారు. ఈమేరకు ఘటనాస్థలాన్ని సందర్శించి కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేసినట్లు సి.ఐ వేణుగోపాల్ వివరించారు.

## బీజేఎంసీలో విద్యాభివృద్ధికి చొరవ

**–మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 28): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో విద్యాభివృద్ధికి అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, రౌండ్ టేబుల్ సంస్థ వారు నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను ఆయన 16 వ వార్డు ఇంచార్జ్ టింకురెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, రౌండ్ టేబుల్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేసుకొని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుందని వివరించారు.

## మందకృష్ణ మాదిగను సన్మానించిన వట్టినాగులపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 28): మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగానే వర్గీకరణ బిల్లు సాధ్యమైందని వట్టినాగులపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. మందకృష్ణ మాదిగకు పద్మ శ్రీ అవార్డు రావడంతో వట్టినాగులపల్లివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగను మాదిగ సోదరులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాదిగ సోదరులు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగి వచ్చి వర్గీకరణ చేసిందన్నారు. ఆయన సేవలు మెచ్చిన ప్రభుత్వం పద్మ శ్రీ అవార్డుతో సత్కరించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బక్కని భిక్షపతి, బక్కని సాయికుమార్, దాసరి రాజు, అశోక్, బక్కని రాము తదితరులు పాల్గొన్నారు.

## అపర చాణక్యుడు పీవీ నరసింహారావు : దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 28):దారి తప్పిన దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన అపర చాణక్యుడు భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. దేశ మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతిని పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్, అల్కాపురి చేరస్తాలో ఏర్పాటుచేసిన వేడుకల్లో భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశ రాజధానికి పంచెకట్టు హుందాతనాన్ని పరిచయం చేసిన అగ్రగన్యుడు, ఎవరు ఊహించని సంస్కరణలు చేపట్టి దారి తప్పిన దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన అపర చాణక్యుడు పీవీ నరసింహారావు అని అన్నారు. ఓ సాధారణ రైతు కుటుంబం నుంచి దేశ ప్రధాని పదవి వరకు ఎదిగిన మహానేత పీవీ నరసింహారావు అని, ఉమ్మడి మార్కెట్ విధానం తీసుకొచ్చి, విదేశీ పెట్టుబడుల సౌలభ్యం, విదేశాంగ విధానాల్లో ఊపును తీసుకురావడం వంటి కీలక మార్పులు నేటి అభివృద్ధికి పునాదులు వేశాయని అన్నారు. తెలంగాణ మట్టికి పుట్టిన పీవీ దేశానికి చేసిన సేవ చిరస్మరణీయమని, అలాంటి గొప్ప నేతను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరికి గర్వకారణం కావాలని, యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, బండి మధుసూదన్ రావు, కిల్ల మైసమ్మ చైర్మన్ సురేష్, తలాటి రమేష్ నేత, రాజు నాయక్, ధనరాజ్ గౌడ్, యాదవ రెడ్డి, ముప్పిడి లింగస్వామి గౌడ్, పగడాల ఎల్లన్న, రామకృష్ణ గౌడ్, శ్రీశైలం, ప్రేమ్ నాయక్, నబి, పెద్దావురా సైదులు, మొహమ్మద్ సలీం, సంతోష్, జగన్నాథం, శ్రీనివాస్, సైదారావు, గంటి నరేష్, రఫీ, లక్ష్మి, రేణుక,మాధవి, మమతా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సమాజపు 53వ మత గురువు సయ్యాద్ ముఫద్దల్ సైపుద్దీన్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 28):మొహమ్మద్ ప్రవక్త మనవడు హాజరత్ ఇమమే హుస్సేన్ న్యాయం కోసం పోరడుతూ తన కుటుంబం మొత్తం ప్రాణలు బలిదానం చేశారని ప్రతి ఒక్కరూ వారి మార్గంలో పయనించాలని దావూదీ బోహ్రా ముస్లిం సమాజపు 53వ మత గురువు సయ్యద్నా ముఫద్దల్ సైపుద్దీన్ అన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చిన దావూదీ బోహ్రా వారు శనివారం తమిళనాడు నుంచి ఆన్ లైన్ లో చేసిన ప్రసంగాన్ని పాతబస్తీ లో ని దావూదీ బోహ్రా మస్జీద్ లలో ఏర్పాటు చేసిన టీవీ లలో మత గురువు సయ్యద్నా ముఫద్దల్ సైపుద్దీన్ ప్రసంగలను విన్నారు, మత గురువు మాట్లాడుతూ. ఇమామే హుస్సేన్ జీవిత చరిత్ర కర్భాల యుద్ధం గురించి వివరించారు, మొహరం పదవ రోజు వరకు మత గురువు ప్రసంగాలు ఉంటాయని వివిధ దేశాల నుంచి వచ్చిన వారికీ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఆమెర్ షాకేర్ తెలిపారు.

## మృతునికి కుటుంబానికి ఆర్థిక సహాయం మాజీ సర్పంచ్




మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( జూన్ 28): మహేశ్వరం మండలం గంగారం గ్రామానికి చెందిన గోపాల్‌దాస్ నరేందర్ మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ మునావత్ సాలీ వీరా నాయక్ శనివారం భౌతికకాయానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుం బానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

# భూమి సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి
- మేడ్చల్ జిల్లాలో 2,855 దరఖాస్తులు, 1,810 నోటీసులు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 28):**
భూ సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు మేడ్చల్ జిల్లాలో ఫలితాల దిశగా సాగుతున్నాయి. ఈ నెల 3 నుంచి 17వ తేదీ వరకు 83 రెవెన్యూ గ్రామాల్లో జరిగిన సదస్సుల్లో రైతులు 2,855 దరఖాస్తులు సమర్పించగా, వాటిలో 1,810 దరఖాస్తులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇప్పటివరకు 17 దరఖాస్తులను విచారించగా, 11 అంగీకరించబడగా, 6 తిరస్కరించారు. ఘట్కేసర్ మండలంలో ఐదు సమస్యలు పరిష్కారమైనట్టు అధికారులు తెలిపారు. మిగిలిన దరఖాస్తులు భూభారతి ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయి.
మండలాల వారీగా చూస్తే మూడుచింతలపల్లి మండలంలో 984, ఘట్కేసర్‌లో 552, శామీర్‌పేటలో 546, దుండిగల్-గండిమైసమ్మలో 427, మేడ్చల్ మండలంలో 346 దరఖాస్తులు వచ్చాయి.
రైతులు ప్రధానంగా సర్వే నంబర్ల లోపాలు, మ్యుటేషన్ పెండింగ్, ల్యాండ్ నేచర్ తప్పిదాలు, పట్టాదారు పేర్ల లోపాలు, అసైన్డ్ భూములపై సమస్యలు, వారసత్వ హక్కులు, సాదా బైనామాలపై దరఖాస్తులు సమర్పించారు. ఈ దరఖాస్తులన్నీ భూభారతి పోర్టల్‌లో నమోదు అయ్యాయి.నోటీసుల జారీ విషయానికి వస్తే, ఘట్కేసర్‌లో 525, దుండిగల్-గండిమైసమ్మలో 401, మేడ్చల్‌లో 324, శామీర్‌పేటలో 280, మూడుచింతలపల్లిలో 280 నోటీసులు పంపించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డీ.విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ "రైతుల భూ సమస్యలను గ్రామ స్థాయిలోనే స్వీకరించి పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించాం... దరఖాస్తుల పరిశీలన భూభారతి పోర్టల్ ద్వారా పారదర్శకంగా సాగుతోంది. ఈ ప్రక్రియ ఆగస్టు 15 వరకు కొనసాగుతుంది" అని పేర్కొన్నారు.

# సంఘ విద్రోహ శక్తులు,అల్లరి మూకలు అనడాన్ని నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ముందు ఏబీవీపీ హిందూ వాహిని నిరసన

**యాలాల మండల మేజర్ న్యూస్: (జూన్ 29)** మండల కేంద్రంలో ఈ నెల 25వ తేదీన ఆవు మెదడును తీసుకువచ్చి పాఠశాలలో బోధించినందుకుగాను విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు,హిందూ సంఘాలు గ్రామస్తులు శాంతి యుత నిరసన చేయడం జరిగింది.ఈ విషయమై సంబంధిత విద్యాధికారులు పోలీస్ అధికారులు ప్రాథమిక విచారణ జరిపి సైన్స్ టీచరని సస్పెండ్ చేయడం జరిగింది.ఈ విషయమై ఉపాధ్యాయ సంఘం అయినటువంటి టీఎస్ యుటిఎఫ్ సంఘాలు శాంతియుత నిరసన తెలిపిన విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థి సంఘాలను హిందూ సంఘాలను గ్రామస్తులను సంఘవిద్రోహశక్తులుగా అల్లరి ముకలుగా పోల్చడాన్ని వ్యతిరేకిస్తున్నాము.విద్యాధికారుల ముందు పోలీస్ అధికారుల ముందు జరిగిన సంఘటన గురించి విద్యార్థులు తరగతి గదిలో బోధించిన విషయాన్ని ప్రత్యక్షంగా చెప్పడం జరిగింది. విద్యాధికారులను పోలీస్ వారిని కూడా తప్పుపడుతూ భారత రాజ్యాంగాన్ని ఆగౌరవ పరుస్తూ ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ప్రజా సంఘాలు అని చెప్పుకుంటు ఇతర మత విశ్వాసాల ను దెబ్బతీసే విధంగా మాట్లాడిన ఉపాధ్యాయ సంఘం నాయకులపైన,ప్రజా సంఘాల నాయకుల పైన ...ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన టీచర్ కు అనుకూలంగా మాట్లాడటం సమంజసం కాదని అట్టి వారి పైన సంబంధిత అధికారులు పోలీసులు చర్యలు తీసుకోవాలని,ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ అధ్యక్షులు నర్సింలు నగర కార్యదర్శి చేతన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్ ఎబివిపి నాయకులు చందు రఘు హిందు వాహిని రాష్ట్ర సమాచార టోలి సభ్యులు రాము సాగర్,హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ , హిందు వాహిని సభ్యులు గణేష్, భారత్,చంద్ర శేఖర్,విశాల్,మధు, శ్రవణ్,సాయి,తదితరులు పాల్గొనడం జరిగింది.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ముందు ఏబీవీపీ హిందూ వాహిని నిరసన

# కీసరలో కేసరి కలకలం

- హాస్పిటల్‌పై జిల్లా ఆరోగ్య అధికారిణి తనిఖీ
- ఒకే సిబ్బందితో మూడు క్లినిక్స్
- షోకాజ్ నోటీసులు జారీ




ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న డిఎం హెచ్వో డా.సీ ఉమా గౌరీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 28): మేడ్చల్-లమల్కాజిగిరి జిల్లా కీసర గ్రామంలోని కేసరి హాస్పిటల్ నిర్వహణలో తీవ్రమైన అవకతవకలు వెలుగుచూశాయి. ముగ్గురు వైద్యులు, పరిమిత పారామెడికల్ సిబ్బందితో ప్రభుత్వం వద్ద నమోదు అయిన ఈ ఆసుపత్రి... అదే సిబ్బంది వివరాలతో నాగారం ప్రాంతంలో రెండు క్లినిక్స్, కీసరలో మరో పోలీక్లినిక్ నడుపుతున్నట్టు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్. సి ఉమా గౌరీ చేపట్టిన తనిఖీలో వెల్లడైంది.
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్. ఉమా గౌరీ శనివారం ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించారు. వైద్య స్థాపనల నియంత్రణ చట్టం (క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్) ప్రకారం అనేక నిబంధనలు అతిక్రమించినట్టు గుర్తించారు. ఈ విషయంపై హాస్పిటల్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

**తనిఖీలో బయటపడిన లోపాలు:**
ఒకే రిజిస్ట్రేషన్ ఆధారంగా మూడు వైద్య కేంద్రాల నిర్వహణ, రోగుల నమోదు పత్రాలు, చికిత్స రికార్డుల్లో లోపాలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనల ఉల్లంఘన,అవసరమైన అనుమతులేకుండా వైద్య సేవల అందించడం.

**"చట్టాల ఉల్లంఘనను సహించం" – డాక్టర్ ఉమా గౌరీ హెచ్చరిక**
"పీసీపీఎన్‌డీటీ యాక్ట్, ఎంపీటీ యాక్ట్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలు అతిక్రమించే ఆసుపత్రులు, క్లినిక్స్, ల్యాబ్‌లు చట్టపరమైన శిక్షలకు గురవుతాయి. ప్రజల ఆరోగ్యాన్ని హాని చేసే వ్యవస్థలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం. అవసరమైతే లైసెన్సు రద్దు, కేసు నమోదు తప్పదు" అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్.సీ ఉమా గౌరీ హెచ్చరించారు.




# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 28):
శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంపశ్చిమ బెంగాల్‌కు చెందిన అప్సర్ ఆలం (36) గత కొన్ని నెలలుగా మూడు చింతలపల్లి పురపాలక సంఘ కేంద్రంలో పాన్ షాప్ నిర్వహిస్తూ, అద్దె ఇంట్లో నివాసముంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.
విషయం తెలిసిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికుల సహాయంతో మృతదేహాన్ని దించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ భారం, ఆర్థిక సమస్యలే ఆత్మహత్యకు కారణంగా ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కెఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కేఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 28):
కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తండ్రి కీర్తిశేషులు శివకుమార్ రెడ్డి 39వ వర్ధంతి సందర్భంగా కులకచర్ల ప్రభుత్వ హాస్పిటల్ మరియు ప్రైవేట్ హాస్పిటల్స్ అదేవిధంగా హమాలి సంఘం వాళ్లకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, చాపలగూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్, గడుసు మహిపాల్, బోయిని భీమయ్య, బీజ్జరం రామచంద్రయ్య,కొండా అంజి, పోలేమోని వెంకటయ్య, రాములు, బెందురు అంజిలయ్య, చాకలి అంజిలయ్య ,చాపల అంజిలయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవస్థాన నిర్మాణానికి భూమి పూజ....




**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 28**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ ధరణి కాలనీలో శ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీర్జాదిగూడ నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవిలు హాజరయ్యారు. ఆలయ నిర్మాణానికి కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మహిళ అద్యక్షురాలు దుర్గ,ఉపాధ్యక్షురాలు అరుణ, 2వ డివిజన్ మహిళ అధ్యక్షురాలు తండా పరమేశ్వరి గౌడ్,ధరణి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మంచాల ప్రకాష్ అధ్యక్షుడు, ప్రదాన కార్యదర్శి తండా శ్రీనివాస్ గౌడ్, చెన్నారెడ్డి,కాలనీవాసులు ఉపేందర్ గౌడ్, దిలీప్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కృష్ణారెడ్డి, నిఖిల్ కుమార్, చంద్రశేఖర్, శేఖర్ గౌడ్,వేణు, శ్యాంసుందర్, మల్లికార్జున్,వెంకటేష్, రఘువీరారెడ్డి, శ్రవణ్, విష్ణు,నరసింహారెడ్డి,రవి,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

## ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే

**దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 28):** దోమ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షులు యం ఆర్ జి వినోద్ రెడ్డి కోఅబ్జర్వర్,రామ్ శేటి నరేందర్ గార్లతో కలిసి పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని,అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయ అన్నారు. నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుందని,క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతునుపెంచాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగిరేలా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. బూతు స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని, కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సామాజిక న్యాయం మని అందులో భాగంగానే కులగనను చేయడం జరిగిందన్నారు. ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, వార్డు, గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలలు, గ్రామాల్లో పార్టీ అధ్యక్షులుగా పనిచేసేందుకు నాయకుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సొసైటీ చైర్మన్ యాదవ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి,శాంత్ కుమార్, బద్రి,డీసీసీ ఉపాధ్యక్షులు రాములు నాయక్, సొసైటీ డైరెక్టర్లు జకటి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,బంగ్లా యాదయ్య, అంతిరెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, బల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పి.వి. నర్సింహ్మారావు జయంతి



పి.వి నర్సింహ్మారావు జయంతిలో కాంగ్రెస్ నాయకులు, ఏఎంసి చైర్మన్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 28): కడ్తాల్ మండల కేంద్రంలో శనివారం భారత మాజీ ప్రధాని దివంగత పి.వి నర్సింహ్మారావు జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి చైర్మన్ యాట గీతనర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా పి.వి నర్సింహ్మారావు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేఎంసీ మూడవ వార్డులో సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

## మాజీ డిప్యూటీ మేయర్‌ను కోరిన కాలనీవాసులు



వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 28):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మూడవ వార్డులో సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, స్థానిక మాజీ కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డిలను శాంతినగర్ ఫేస్ 2 కాలనీవాసులు కోరారు. ఈ మేరకు కాలనీవాసులు పూలపల్లి రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. సెల్ టవర్ నిర్మాణం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించారన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి పనులు నిలిపిపోయేలా చేశారని, దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# 'డబుల్ బెడ్రూం'లు ఇవ్వాల్సిందే...

- డబుల్ బెడ్ రూంల వద్ద హైటెన్షన్
- డబుల్ బెడ్ రూంల ఎదుట లబ్ధిదారుల ఆందోళన
- మౌలిక వసతులు కల్పించి అప్పగిస్తాం, అప్పటి వరకు ఓపిక పట్టండి : ఎమ్మెల్యే మల్‌రెడ్డి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 28) :** మండలంలోని లింగంపల్లి గేట్ వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూంలు తమకు అప్పగించాలని లబ్ధిదారులు డబుల్ బెడ్ రూం ఇళ్ల ఎదుట శనివారం ఆందోళనకు దిగారు. దీంతో కాసేపు హైటెన్షన్ వాతావరణం నెలకొంది. సీఐ మధు ఆధ్వర్యంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వీరి ఆందోళనకు సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి రావుల జంగయ్య మద్దతు తెలుపుతూ.. ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రాలో ఎంపికైనా లబ్ధిదారులకు గృహ ప్రవేశాలు చేయించకుండా ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదని మండిపడ్డారు. గత వారం రోజుల క్రితం డబుల్ బెడ్ రూంల ఎదుట ధర్నాకు దిగగా తహసీల్దార్ వచ్చి ఈ నెల 27న ఇళ్లను అప్పగిస్తామని చెప్పి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఈ మేరకు మండలంలోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే విషయం తెలుసుకొని లబ్ధిదారుల వద్దకు వచ్చి వారితో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా తీవ్ర జాప్యం చేసిందని, మౌలిక వసతులు కల్పించకుండా చేతులు దులుపుకుందని ఆయన ఆరోపించారు. త్వరలోనే మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇళ్లను అప్పగిస్తామని, అప్పటి వరకు కాస్త ఓపిక పట్టాలని ఎమ్మెల్యే లబ్ధిదారులను కోరారు. అయినా లబ్ధిదారులు వినకపోవడంతో ఎమ్మెల్యే వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కె. శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్, రాయికంటి జంగయ్య, బీఆర్ఎస్ నాయకులు పరమేష్, ఎంఆర్‌పీఎస్ మండల అద్యక్షుడు పల్లాటి సుధాకర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుల ఆందోళనలో పాల్గొని మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి రావుల జంగయ్య

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

## కమిషనర్ చంద్రశేఖర్



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ చంద్రశేఖర్

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్ 28)** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అలియాబాద్ పురపాలక సంఘం కమిషనర్ చంద్రశేఖర్ అన్నారు. 100 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం అలియాబాద్ పురపాలక సంఘం మజీద్ పూర్ ప్రజయ్ హెూమ్స్ లో తడి, పొడి చెత్తపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.....

తడి,పొడి చెత్తను ఇంటి వద్దనే వేరు చేసి స్వచ్ఛ ఆటో లోనే వెయ్యాలని సూచించారు. కాలనీలో నెలకొన్న సమస్యలు విడతల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ వేణుగోపాల్, మున్సిపల్ అధికారు లు శ్రీనివాస్, కాలనీ సెక్రటరీ లక్ష్మారెడ్డి, కాలనీవా సులు శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను.
వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై
అవగాహన, చొరవవున్న యువకులకు
ప్రాధాన్యం ఇవ్వబడును.

కావలసిన సెంటర్లు

మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ,
గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ

ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9652717123, 9948093110

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మాజీ స్వర్గీయ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

★ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 28):తెలుగుజాతి గర్వకారణమైన స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కేపురం డివిజన్, అల్కాపురిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... దేశ రాజకీయాల్లో ఆయన చూపిన దూరదృష్టి, సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలను స్మరించుకున్నారు. తెలుగు ప్రజలందరికీ గర్వకారణమైన నేత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆర్ కృష్ణయ్యను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు ప్రేమ్‌కుమార్‌గౌడ్



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 28): బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యను హైదరాబాద్‌లో కేశంపేట మండల బీఆర్ఎస్ నాయకుడు కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్.కృష్ణయ్య చేస్తున్న పోరాటాన్ని ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్‌గౌడ్ కొనియాడారు. అనంతరం కృష్ణయ్యను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆర్.కృష్ణయ్య తన మద్దతును ప్రకటించారు.

## సీపీఐ మండల కార్యదర్శిగా కొమ్మగల్ల రాజు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 28): భారత కమ్యూనిస్టు పార్టీ( సీపీఐ) కందుకూరు మండల కార్యదర్శిగా కందుకూరు గ్రామానికి చెందిన కొమ్మగల్ల రాజు ఎన్నికయ్యాడు. శుక్రవారం మహేశ్వరంలో జరిగిన 12 వ మహా సభలలో కందుకూరు మండల నూతన కమిటీని 5 మంది సభ్యులతో కలిసి ప్రకటించారు. ఈ సందర్భంగా శనివారం రాజు పత్రిక ప్రకటనలో తెలుపుతూ... వచ్చే మూడు సంవత్సరాలలో మహాసభలలో తీసుకున్న కర్తవ్యాలలను పేదలందరి ఇళ్లు, ఇళ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాలు, నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు అయ్యేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. తుక్కుగూడలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని మహాసభలలో తీర్మాణం చేయడం జరిగిందని నియోజకవర్గం కార్యదర్శి దత్తునాయక్ పేర్కొన్నారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకత్వానికి దన్యావాదాలు తెలిపారు.

# మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందిందుకు తోడ్పాటు అందించాలి

★ బడంగ్ పేట్ కార్పొరేషన్ కమిషనర్ పి సరస్వతి






బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 28): డ్వాక్రా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని బడంగ్ పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాలు రుణ సదుపాయాలు కల్పించాలని కార్పొరేషన్ కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సరస్వతి మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాల మహిళలకు అభివృద్ధి రుణ సదుపాయం కల్పించి, ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా ప్రోత్సహించాలని తెలిపారు. కొత్త స్వయం సహాయక సంఘాల లక్ష్యం 502కు గాను ఇప్పటివరకు 78 సంఘాలు చేశామని సభ్యులు తెలిపారని అన్నారు. స్వయం సహాయక సంఘాల బ్యాంకు లీకేజ్ లక్ష్యం 139కు గాను ఇప్పటివరకు 23 గ్రూపుల వారు లీకేజ్ ని పూర్తి చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా మిగిలిన 116 స్వయంగా సహాయక సంఘాలు లీకేజీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కొత్తగా వివాహం చేసుకున్న మహిళలను గ్రూపులో చేర్పించాలని ఎస్ హెచ్ జి మహిళలకు కమిషనర్ ఆదేశించారు. ప్రతి మహిళ తడి పొడి చెత్త వేరు చేయడంలో విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. వీధి వ్యాపారాలు, కామన్ ఇంట్రస్టెడ్ గ్రూపులు ఏర్పాటు చేసి వారికి బ్యాంక్ లీకేజీ ద్వారా రుణ సదుపాయం ఇప్పించేలా కృషి చేయాలని ఆర్పి లను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ వివిధ అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆలయ హుండి చోరి నిందితుడి అరెస్ట్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 28) : మండల పరిదిలోని చుక్కాపూర్ గ్రామంలో శుక్రవారం మధ్య రాత్రి కనకదుర్గ ఆలయలో జరిగిన చోరి చేసిన నిందితుడిని గుర్తించి పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక ఎస్సై ఎ. శ్రీకాంత్ వివరాల ప్రకారం చుక్కాపూర్ గ్రామం లో శుక్రవారం మధ్య రాత్రి కనకదుర్గ ఆలయంలో దొంగతనం జరిగిందని గుడి పూజారి ఆంజనేయ శర్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ ఆదేశాల మేరకు క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువా సీసీ కెమెరాలు ద్వారా నిందితుని గుర్తించి పోలీసులు తమదైన శైలితో విచారణ చేయగా నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఆమనగల్ పట్టణానికి చెందిన ముక్కరి లక్ష్మణుడు నేను వ్యక్తి గత కొన్ని నెలల నుండి మధ్యానికి అలవాటు పడి. మేస్త్రి పనిచేస్తు మధ్యానికి డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనం చేయడం మొదలు పెట్టాడు. గతంలో కూడా పడమటి తండా, మాడ్గుల మండలం పెద్ద మాడ్గుల గ్రామంలో, అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో ఎర్రబీక్య తండా టెంపుల్స్‌లో దొంగతనం చేశాడని అన్నారు. నిందితుని నుంచి10600 రూపాయల నగదు ఒక సెల్ ఫోన్ స్వాధీనపరుచుకొని నిందితుని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. కేసును చేదించడంలో కీలకపాత్ర వహించిన క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువాను ఎస్ఐ శ్రీకాంత్ అభినందించి క్యాష్ రివార్డ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## వాట్సప్‌లో అసత్యపు ప్రచారం చేసిన
# వ్యక్తిపై కేసు నమోదు...

**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్28:** మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌పై వ్యక్తులపై సోషల్ మీడియా వేదికగా (వాట్సాప్)లో అసత్యపు ప్రచారాలు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడిపల్లి సీ.ఐ గోవింద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి ప్రెస్ క్లబ్ అంతర్గత అంశాలపై వాట్సాప్ గ్రూప్ లో దుష్ప్రచారం చేస్తూ పోస్ట్ చేసిన నవీన్ చారీ అనే వ్యక్తిపై బీఎన్ఎస్ 352 ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాను మంచికి వాడుకోవాలి కానీ అబద్దాలు,అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని సీఐ గోవింద్ రెడ్డి తెలిపారు.

# అరకలకు భలే డిమాండ్...

## – రోజుకు రూ.2000లు కూలి



పంట పోలాలను శుద్ది చేస్తున్న అరకలు(ఫైల్ ఫోటో)

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 28):

పంటలకు అడప దడప చినుకు పడటంతో అరకలకు భలే డిమాండ్ పెరిగింది. గత ఏడాది రూ.1200 నుండి రూ.1500లు పలకిన ఆరకలు నేడు రూ.1600 నుండి రూ.2000లు పలుకుతుంది. అయిన సమయానికి అరకలు దొరకడం లేదని పెద్దేముల్, గాజీపూర్, నాగులపల్లి, జనగాం, మంబాపూర్, తట్టెపల్లి, కందనెల్లితో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. విత్తనాలు వేసిన రైతులు పంట పోలంలో కలుపు సాలు తీయడానికి దంతే అరకలు ముఖ్యం అంటున్నారు. అంతేగాకుండా కొంత మంది రైతులు పెట్టుబడులు పెట్టలేక పంట పోలాల్లో గడ్డి మందులు పిచికారి చేసి కలువు తీత పనులు పూర్తి చేసుకుంటున్నారు. మరి కొంత మంది రైతులు పెట్టుబడులు పెట్టలేక ఇబ్బందులు పడుతున్నారు.



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 28):** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుశాపూర్ కు చెందిన పడిగం బిక్షపతి కి రూ. 60 వేల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమం లో కవాడి మాధవరెడ్డి, కందకట్ల సందీప్ రెడ్డి, మేడబోయిన జంగయ్య ముదిరాజ్, డొంకని శంకర్ గౌడ్, కొట్టి సుధాకర్ రెడ్డి, ముద్దం మల్లేష్ యాదవ్, ఎలుసాని చిన్న యాదవ్, నరసింహ నాయక్ పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 28):

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరించిన రాజేష్‌ను శనివారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, సభ్యులు బచ్చు నాగేష్ గుప్త, ములుగురం జంగయ్య, ఎండి సిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి కొండాపూర్ రైల్వే వంతెన నిర్మాణం, స్థానిక సమస్యలపై కమిషనర్‌కు విన్నవించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# ప్రభుత్వ భూముల అక్రమ కబ్జాలపై దూకుడు పెంచిన తాసిల్దార్ గౌతం కుమార్

- ప్రభుత్వ భూములో అక్రమ నిర్మాణాలను వరుస కూల్చివేతలతో హడలెత్తిస్తున్న తాసిల్దార్
- ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు
- కనకమామిడి రెవెన్యూ 510 లో సుమారు 15 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు
- ప్రభుత్వ భూములు అమ్మడం కొనడం నిషేధం
- ప్రభుత్వ భూముల అక్రమ కబ్జాదారుల పై కేసు నమోదు కాకుండా తప్పిస్తున్న ఓ పోలీసు ఉన్నతాధికారి - ఆరోపిస్తున్న స్థానికులు









మొయినాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 28) నిన్న హెచ్చరించిండు శనివారం కేసు నమోదు మొన్నటి వరకు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అంటూ ప్రభుత్వ భూముల కబ్జాదారులను బంబేలెత్తిస్తు ప్రభుత్వ భూముల పరిరక్షణ లక్ష్యంగా మొయినాబాద్ తాసిల్దార్ గౌతం కుమార్ ఆయన పనితీరు కనిపిస్తుంది మొయినాబాద్ మండల్ హైదరాబాద్ నగరానికి అతి చేరువలో ఉండడంతో అందులో ప్రభుత్వ భూములు హైదరాబాద్ బీజాపూర్ రహదారికి అనుకొని ఉండడంతో రియల్ వ్యాపారులు ప్రభుత్వ భూములు అక్రమ కబ్జాలు చేసి కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కొల్లగొట్టి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న రెవెన్యూ అధికారులు కళ్ళు మూసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి వివరాల్లోకి వెళితే గత మూడు నాలుగు రోజులుగా ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక తాసిల్దార్ గౌతం కుమార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి మొయినాబాద్ మున్సిపాలిటీ రెవెన్యూ పరిధి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో అక్రమ కబ్జాలకు గురైన తోల్ కట్ట సర్వేనెంబర్ 155 అజీజ్ నగర్ రెవెన్యూలో సర్వేనెంబర్ 177 నిన్న కనకమామిడి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 510 మూడు గ్రామాల రెవెన్యూ పరిధిలో సుమారు 50 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అక్రమ కబ్జాలకు గురైన విషము గమనించిన రెవెన్యూ రెవెన్యూ అధికారులు వరుస పెట్టి స్థానిక పోలీసుల సాయంతో జెసిబి తో ఆ భూముల్లో ఉన్న ప్రహరీ గోడలు తొలగించారు ఈ సందర్భంగా తాసిల్దార్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ మొయినాబాద్ మండలంలో ప్రభుత్వ వందల కోట్ల ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటిని కొందరు అక్రమ కబ్జాలు చేసి( ఫ్రీ కాస్ట్ ) రహరి గోడ నిర్మిస్తే కొన్నింటిని కూల్చివేసామని అన్నారు ఇప్పటికైనా ఎవరైనా ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఉంటే స్వచ్ఛందంగా వదిలేయాలన్నారు రెవెన్యూ అధికారుల వరకు తెలిస్తే మాత్రం కబ్జా చేసిన వ్యక్తులను ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని మరోసారి ఆయన హెచ్చరించారు

ప్రభుత్వ భూముల్లో అక్రమ కబ్జాలకు పాల్పడుతున్న కబ్జాదారులను ఓ పోలీసు ఉన్నతాధికారి తప్పిస్తున్నాడని ఆరోపించిన స్థానికులు.....

తోల్కట్ట కనకమామిడి అజీజ్ నగర్ గ్రామాల

స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఈ ప్రభుత్వ భూములని రెవెన్యూ అధికారులు రావడం బోర్డు పాతడం మళ్లీ అవి తిరిగి కబ్జాకు గురి కావడం పరిపాటిగా మారిందని అన్నారు కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకపోవడంతో రెవెన్యూ శాఖలోని కొందరు అధికారులతో స్థానికులకు తెలిసిన విషయం పోలీస్ శాఖలోని ఓ ఉన్నతాధికారి అక్రమ కబ్జాదారులపై కేసు కాకుండా వారిని కాపాడుతున్నారని ఆ పోలీస్ అధికారి ఏకంగా అక్రమ కబ్జా కోర్లను ప్రోత్సహిస్తున్నట్టు ఆరోపించారు ఇప్పుడైనా రెవెన్యూ అధికారులు ఈ విషయాన్ని గమనించి రాజకీయ నాయకులు గానీ పోలీసు అధికారులు గానీ అక్రమ కబ్జాదారులను కాపాడే విషయంలో ప్రయత్నం చేస్తే పోలీస్ అధికారిపై కూడా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు చట్టాలను కాపాడవలసిన పోలీసు అధికారులే ఇలా దొంగలను కాపాడడం సరికాదన్నారు రెవెన్యూ పరిధిలో మూడెకరాలే కాదు సుమారు 50 ఎకరాల భూమి కబ్జాకు గురైందని కనకమామిడి గ్రామస్తులు ఆరోపించారు ఈ కార్యక్రమంలో గిర్ధవర్ రాజేష్ రెవెన్యూ సిబ్బంది మహేందర్ తదితరులు ఉన్నారు

# అవయవ దానంకు ముందుకు వచ్చిన కానిస్టేబుల్ శివకుమార్




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 28):కందుకూరు మండలం మాన్యగూడ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ ముద్దంగుల శివకుమార్‌తో పాటు కుటుంబం అవయవదానం దానం చేయడానికి ముందుకు వచ్చారు. మరణాంతరం అవయవాలను అవసరం అయిన వారికి ఇవ్వడానికి శనివారం పంజాగుట్టలో నిమ్స్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో జీవన్‌ధాన్‌కు ట్రస్ట్‌కు అవయవదానం చేయడానికి దాతలుగా ముందుకు వచ్చారు. ఈసందర్భంగా శివ కుమార్ పత్రిక ప్రకటనలో తెలుపుతూ.... శంషాబాద్ నివాసి వ్యాపారి, ఫిలంత్రోపిస్ట్ సిద్దురెడ్డి కందకట్ల స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం సాధించడంలో ప్రోత్సాహం అందించి, శారీరక, మానసిక శిక్షణతో పాటు, ఆర్థిక సహాయం అందించి ఉద్యోగం సాధించే వరకు వెన్నంటూ ఉండే సిద్దురెడ్డి స్ఫూర్తి దాయకమన్నారు. ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక దూర ప్రాంతాలకు వెళ్లే యువతను మానసికంగా సిద్ధం చేస్తూ ఉద్యోగం లభించే వరకు వెన్నంటు ఉంటాడని తెలిపారు. అనాథ విద్యార్థులు పుస్తకాలు, కావల్సిన అవసరాలను తీర్చూ ఆశ్రయం కల్పిస్తారని, వారు చేసే సమాజ సేవ ఎంతో మందికి ఉపయోగ పడిందన్నారు. సిద్దురెడ్డి సమాజ సేవ యజ్ఞంగా భావించి ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపారని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం నవ సమాజ నిర్మాణం కోసం పరితపిస్తున్న సిద్దురెడ్డి ని ఆదర్శంగా తీసుకుని మావంతుగా మరణాంతరం మాకుటుంబం అవయవదానం చేయడానికి ముందుకు వచ్చామని శివకుమార్ తెలిపారు.

## రేషన్ షాపు డీలరు సస్పెండ్ కు అధికారుల ఉత్తర్వుల జారి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 28 ): ఆమనగల్లు మున్సిపాలిటీ లోని రేషన్ షాప్ నెంబర్ 1592001 డీలర్ జి భార్గవిని సస్పెండ్ చేసినట్లు ఆమనగల్లు తహసిల్దార్ లలిత తెలిపారు. కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు రేషన్ షాపు డీలర్ ని సస్పెండ్ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం కార్యాలయ సిబ్బంది దుకాణాన్ని సందర్శించిన సమయంలో రేషన్ షాపు డీలరు అందుబాటులో లేనందున రేషన్ షాప్ షట్టర్ కు ఉత్తర్వుల కాపీ ను అంటించి షాపుకు సీల్ వేయడం జరిగిందని తాహసిల్దార్ తెలిపారు.

## త్వరలో పట్టణంలో ఓపెన్ జిమ్‌ల ప్రారంభం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 28): మున్సిపాలిటీలో ఓపెన్ జిమ్ లు ప్రారంభోత్సవానికి ముస్తాబయ్యాయి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మున్సిపాలిటి 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి సుమారు రూ. 13,00,000/- (పదమూడు ) లక్షల రూపాయల చొప్పున మొత్తం రూ. 26 లక్షల వ్యయంతో పట్టణంలోని ధరణి వెంచర్, కెవి వెంచర్ల లొ రెండు ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేశారు. వారం రోజుల్లో రెండు జిమ్ ల ప్రారంభోత్సవానికి మునిసిపాలిటీ అధికారులు సన్నాహాల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. పట్టణ ప్రజలకు యువతీ యువకులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఔత్సాహికులకు తీరిక సమయంలో ఈ ఓపెన్ జిమ్ లు ఆరోగ్యపరంగా ఎంతగానో ఉపయోగపడతాయి దిన దిన అభివృద్ధి చెందుతున్న ఆమనగల్ పట్టణంలో ప్రజలకు మంచి వ్యాయామంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉట్టిపడేలా కల్వకుర్తి ఎమ్మెల్యే చొరవ తీసుకోవడం పట్ల పట్టణ ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## బీజేఎంసీ ఒకటవ వార్డులో యూజీడీ బలోపేతానికి చొరవ

### -మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 28): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వార్డు మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు తాను కార్పొరేటర్ గా ఉన్నప్పుడే చర్యలు తీసుకున్నానని వెల్లడించారు. శనివారం వార్డు పరిధిలోని శివసాయినగర్ లో రూ.35 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పదవిలో ఉన్నా లేకున్నా అభివృద్ధి, ప్రజల సమస్యల విషయంలో ముందుండి పని చేస్తానని వివరించారు. అదే విధంగా అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ , కార్పొరేటర్లు, కమిషనర్, డీఈ, ఏఈలకు, అన్ని కాలనీలకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివసాయినగర్ కాలనీ అధ్యక్షులు రంగస్వామి, రవి చారి, రమేష్, ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు దన్నాడ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో భారతరత్న కీర్తిశేషులు మాజి ప్రధాని పివి నరసింహారావు జయంతి వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 28) : మండల పరిదిలోని వెల్జాల్ గ్రామంలో శనివారం భారతరత్న కీర్తిశేషులు మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి వేడుకలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ శాంతమైన చైతన్యంతో దేశాన్ని నడిపిన ధీరుడు, ఆర్థిక సంస్కరణల పితామహుడు, బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి జి శ్రీనివాస్ మూర్తి, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ టి కృష్ణయ్య గౌడ్, నాయకులు సి లింగం యాదవ్, ఏ.కిరణ్ గౌడ్, ఎల్ మల్లేష్, చింతకాయల లక్ష్మణ్, పి విష్ణు, సయ్యద్ గౌస్, ఎం గోవర్ధన్, ఎం.డి నయ్యం, సి రవి, ఎస్ లక్ష్మీనారాయణ, ఏ గోపాల్ రెడ్డి, కే రామిరెడ్డి , ఎం అంజిరెడ్డి, ఎం.రామచంద్రి, జాజాల నరేష్, ఏం ప్రభాకర్, మహమూద్ , వి. అంజి, కే జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలపై ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 28):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్‌లో ఉన్న మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆమె, వారి సమస్యలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై పూర్తి సమాచారం తీసుకున్నారు. విద్యార్థులు త్రాగునీటి లభ్యత లేకపోవడం వంటి సమస్యలను వ్యక్తపరచగా, వెంటనే స్పందించిన ఆమె మౌలిక సదుపాయాల లేని పరిస్థితి ఆవేదనకు గురిచేస్తోంది అన్నారు. పక్కనే ఉన్న అంగన్వాడీ పిల్లలతో కాసేపు సరదాగా వారితో ముచ్చటించారు. అదేవిధంగా ఇతర వివరాలు అడిగి మరీ తెలుసుకున్నారు. కావలసిన సదుపాయాల గురించి తక్షణమే వారికి ఏర్పాటు చేయాలని చెప్పి స్థానిక నాయకులకి అప్పజెప్పి త్వరితగతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి సర్కార్ బాధ్యత గలదిగా వ్యవహరించాలి అని అన్నారు. పాఠశాలలకు తక్షణమే తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత, విద్యా సామగ్రి వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణయ్య, మల్లాపూర్ పాఠశాల హెడ్‌మాస్టర్, మాజీ కార్పొరేటర్ జనగే భారతమ్మ-కొమురయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, పోరెడ్డి వెంకటరెడ్డి, సిల్వేరి సాంబశివ, శ్రీనివాస్ యాదవ్, కుక్కల పురుషోత్తం, కాల్వ గణేష్ ముదిరాజ్, బొర్రా మాధవరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె. ఖలీల్ పాషా, సంధ నాగేష్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటల సాగుతో రైతులకు ఎంతో మేలు : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 28) : ఆయిల్ ఫామ్ తోటల సాగుతో రైతులు ఎంతో లాభ పడతారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ఆయిల్ పామ్ తోటల సగును ప్రోత్సహించాలనే లక్ష్యంతో రంగారెడ్డి జిల్లాలో 2025-26 సంవత్సరముకుగాను 5000 ఎకరాలు ఆయిల్ పామ్ తోటల సాగును లక్ష్యంగా నిర్ణయించిడంతో శనివారం చీపునుంతల గ్రామంలోని రైతు నర్సింహ్మారెడ్డి వ్యవసాయ పొలం 10ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలను ఎమ్మెల్యే నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాకు వాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని కేటాయించడం జరిగిందన్నారు. గత రెండు సంవత్సరముల నుండి జిల్లాలో 2141 ఎకరాలల్లో 635 రైతు పొలాలలో ఆయిల్ పామ్ సాగులోనికి తీసుకొని రావడం జరిగిందని, 2025-26 సం.కి గాను జిల్లాలో 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళిక చేయడం జరిగిందన్నారు. కొత్తగా ఆయిల్ పామ్ సాగు కొరకు ఇప్పటివరకు 1951 ఎకరాలకు గాను 555 మంది రైతులు నమోదు చేసుకోగా అందులో 1259గాను 328 మంది రైతులకు పరిపాలనా అనుమతిని మంజూరు చేశామన్నారు. ఈ నెల 28 తేదీ నాడు మెగా ప్లాంటేషన్ ద్వారా ఒకేరోజు 557 ఎకరాలలో 19 మండలాల్లో 85 గ్రామాలలో154 మంది రైతుల పొలంలో 31797 మొక్కలు నాటడం జరుగుతుంది, ఇందుకుగాను మొక్కలు, డ్రిప్ సబ్సిడీ పై రైతులకు అందించడం జరుగుంతుంది. ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకునే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తలకొండపల్లి మండలంలో మెగా ప్లాంటేషన్ ద్వార 18 మంది రైతులు74.25 ఎకరాలలో మెక్కలు నాటినట్లు హార్టికల్చర్ అదికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గీత, మండల ప్రత్యేక అధికారి ఏడిఎస్ నాగరత్నం, తహసీల్దార్ నాగార్జున, ఉద్యానవన అధికారి హిమబిందు, ఏఓ, రైతులు, కంపెనీ ఏరియా మేనేజర్ ప్రమోద్‌తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ చేసుకుంటూ... భక్తిశ్రద్ధలతో ఆలయాలు ఏర్పాటు

★ప్రభుత్వ భూముల వెతుకులాటలో కాలం వృథా చేస్తున్న రేవంత్ సర్కార్ ★ఆలయాలకైనా దారి ఇవ్వాలి ? ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 28):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామ సరిహద్దుల్లో ఎన్నో సంవత్సరాలుగా రైతులు వ్యవసాయం చేసుకుంటూ, కొందరు తమ భక్తిశ్రద్ధలతో ఆలయాలు నిర్మించుకున్నారు. అయితే తాజాగా హౌసింగ్ బోర్డు అధికారులు ఈ ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, ఆలయాలకు వెళ్లే మార్గాలను కూడా అడ్డుకుంటుండటం తీవ్ర ఆందోళనకు కారణమవుతోందనీ మహేశ్వరం శాసన సభ్యురాలు అన్నారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మామిడిపల్లి ప్రాంతాన్ని శనివారం పరిశీలించారు. ఆలయాలను సందర్శించి, స్థానికుల సమస్యలను స్వయంగా. అనంతరం హౌసింగ్ బోర్డు అధికారులతో మాట్లాడిన ఆమె, ఇది ఏళ్ల తరబడి సాగుచేసే భూములు, ఇక్కడ ప్రజలు స్వంతంగా ఆలయాలు నిర్మించుకున్నారనీ అన్నారు. కనీసం ఆ ఆలయాలకు వెళ్లేందుకు దారులు నిర్బంధించడం ఎంతవరకు న్యాయసంగతమో ప్రభుత్వమే తేల్చాలినీ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆలయాలకు రహదారి అందుబాటులోకి తీసుకురావాలని, గ్రామస్తులను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో స్థానిక మాజీ కార్పొరేటర్లు సుక్క శివకుమార్, యాతం పవన్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్దఎత్తున తదితరులు పాల్గొన్నారు.



# హైమాక్స్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 28) : మండల పరిదిలోని ఖానాపూర్, గౌరిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే తన స్వంత నిధులు ఒక్కో దానికి 1లక్షా 50వేల రూపాయలతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకిరి ప్రభాకర్ రెడ్డి , అమనగల్ మార్కెట్ చైర్మన్ యాట గీతా, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 28) ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యఅందించడం జరుగుతుందని మండల విద్యాధికారి పాండు తెలిపారు. శనివారం ఆమనగల్లు మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ఎం ఈ ఓ హాజరై మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్లకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపించేటట్లు తల్లిదండ్రులకు ఆయన సూచనలు, సలహాలు చేశారు. అదేవిధంగా గ్రామంలో నీ విద్యార్థులను ప్రైవేట్ స్కూలుకు పంపించడంతో గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల మూసివేయడం జరుగుతుందని ఎం ఈ ఓ పాండు తల్లిదండ్రులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా చెన్నంపల్లి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న చంద్రకళ కు సకాలంలో వంట బిల్లులు రాకపోవడంతో వంట చేయడానికి ఇబ్బందులకు గురవుతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గ్రామ యువకుడికి తెలపడంతో స్పందించిన రవికుమార్ ముందుకు వచ్చి తన వంతు సహాయంగా ఒక సంవత్సరానికి గాను నెలకు రూ, 1000/- ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చారు. ముందుగా రూ, 5000/- వేల సహాయాన్ని ఎంఈఓ చేతుల మీదుగా చంద్రకళ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, రాములు, వెంకటేష్, శ్రీశైలం, శివ, తోకల మహేష్, కరుణ, నరసమ్మ, పరమేష్, చెన్నకేశవులు, గోపాల్, కృష్ణ, నరసింహ, ఏం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 28) అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వార్డ్ ఆఫీసర్ గౌతమి తో కలిసి వారు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇండ్ల నిర్మాణం చేపట్టాలని వారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు విడతలవారీగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో అలీం, నాసర్, రఫీ, ఫరీద్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.